సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 29 । అక్టోబర్ । 2023

అహో.. ఏఎంసీ వైభవం



పైలాన్ ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్కర్, గవర్నర్ నజీర్, మంత్రులు రజని, గుడివాడ, ఎంపీలు

- మిన్నంటిన ఏఎంసీ శతాబ్ది ఉత్సవాలు
- ఉపరాష్ట్రపతి రాకతో నగరంలో సందడి
- విశాఖ, ఏఎంసీపై వైస్ ప్రెసిడెంట్ ప్రశంసల జల్లు
- ఏఎంసీ నుంచి బీచ్‌రోడ్డు వరకు వైద్యుల కోలాహలం
- ఐఎన్‌ఎస్ డేగాలో జగదీప్ ధన్కర్‌కు స్వాగతం, వీడ్కోలు



రీసెర్చ్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఉప రాష్ట్రపతి ధన్కర్, గవర్నర్ నజీర్, మంత్రులు



పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న ఉప రాష్ట్రపతి ధన్కర్, గవర్నర్ నజీర్, మంత్రులు విడదల రజని, గుడివాడ అమర్‌నాథ్

మహారాణిపేట/గోపాలపట్నం: ఆంధ్రా వైద్య కళాశాల(ఏఎంసీ) శతాబ్ది ఉత్సవాల సందడితో నగరం మురిసింది. భారత ఉపరాష్ట్రపతి, గవర్నర్ రాకతో ఏఎంసీ వందేళ్ల సంరంభానికి మరింత శోభ చేకూరింది. వైద్య కళాశాల నుంచి బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలు వరకూ ఎటు చూసినా వైద్యుల కోలాహలం కనిపించింది. మొత్తంగా ఏఎంసీ వందేళ్ల ఉత్సవాలు మిన్నంటాయి. భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జి.సుభద్ర, కలెక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం ఐఎన్‌ఎస్ డేగా ప్రధాన కేంద్రానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గార్డ్ ఆఫ్ ఆనర్‌ను స్వీకరించారు. అక్కడి నుంచి నేరుగా ఏఎంసీకి చేరుకున్న ఉపరాష్ట్రపతి ముందుగా మొక్కలు నాటారు. తర్వాత కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. పైలాన్‌లోని చిత్రాల వివరాలను మంత్రి విడదల రజని ఆయనకు వివరించారు. పూర్వ విద్యార్థుల విరాళాలు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఏఎంసీ చారిత్రక ఘట్టాలతో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. అక్కడి నుంచి బీచ్‌రోడ్డు మార్గంలో ఏయూ కన్వెన్షన్ హాలుకు చేరుకున్నారు. మార్గంమధ్యలో బీచ్ అందాలను తిలకించిన ఆయన మంత్రముగ్ధులయ్యారు. కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన శతాబ్ది వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయనతోపాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, విడదల రజని పాల్గొన్నారు.

విశాఖ అద్భుత నగరం

ఈ సందర్భంగా ఏఎంసీ ఖ్యాతిని ఉపరాష్ట్రపతి కొనియాడారు. విశాఖ అద్భుతమైన నగరమని ప్రశంసించారు. వేలాది మంది వైద్యులను అందించిన ఏఎంసీ మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వైద్య సేవల కోసం ప్రజలు ఆస్పత్రికి రాకుండా.. సంపూర్ణ వైద్యాన్నందించే కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. తిరిగి ఐఎన్‌ఎస్ డేగాకు చేరుకున్న ఉపరాష్ట్రపతి అక్కడ కాసేపు విశ్రమించారు. అనంతరం ఢిల్లీకి ప్రత్యేక విమానంలో పయనమయ్యారు. కార్యక్రమాల్లో ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, డా.బి.వి.సత్యవతి, జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేష్, రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వీఎంఆర్‌డీఏ సెక్రటరీ కీర్తి, ఏఎంసీ ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఏఎంసీ శతాబ్ది ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు డా.రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర వైద్య కళాశాలలో చదువుకుని దేశ, విదేశాల్లో స్థిరపడ్డ వైద్యులు, వైద్య విద్యార్థులు ఈ వందేళ్ల ఉత్సవాలకు తరలివచ్చారు. నగరంలోని పర్యాటక ప్రాంతాల్లో కలియ తిరుగుతూ సందడి చేశారు.

ఈఎన్‌సీ హెడ్ క్వార్టర్స్ సందర్శన

ఏఎంసీ శతాబ్ది ఉత్సవాల అనంతరం ఐఎన్‌ఎస్ డేగాకు వెళ్లిన ఉపరాష్ట్రపతి అక్కడ నుంచి నేరుగా తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రానికి చేరుకున్నారు. ఈఎన్‌సీ చీఫ్ వైస్ అడ్మిరల్ పెంధార్కర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈఎన్‌సీ ప్రధాన కార్యాలయం ఆవరణలో ధన్కర్ మొక్కలు నాటారు. నౌకలో ప్రయాణిస్తూ.. ఈఎన్‌సీ శక్తి సామర్థ్యాలు, భద్రతా పరమైన అంశాలు తెలుసుకున్నారు. డాక్‌యార్డును సందర్శించిన ఉపరాష్ట్రపతి.. అక్కడ జరుగుతున్న కార్యకలాపాల గురించి ఆరా తీశారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

బీచ్‌రోడ్డు: ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రస్తుత, పూర్వ విద్యార్థులు భాగస్వాములయ్యారు. ముందుగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.





ఉప రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న మేయర్ హరివెంకటకుమారి, మంత్రి అమర్‌నాథ్, ఈఎన్‌సీ ప్రధాన కార్యాలయంలో మొక్క నాటి నీరు పోస్తున్న ఉపరాష్ట్రపతి



గార్డ్ ఆఫ్ ఆనర్ స్వీకరిస్తున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్



బహిరంగ సభకు హాజరైన జనసందోహం

సామాజిక జైత్రయాత్ర

కార్మికవాడ.. జనవాడగా మారింది. బంతాట మైదానం జన సంద్రమైంది. వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు దారి పొడవునా అపూర్వ స్వాగతం లభించింది. సంక్షేమ ఫలాలు పొందిన వారంతా స్వచ్ఛందంగా కదిలివచ్చి రాష్ట్ర మంత్రులకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా సాగుతున్న పాలన మళ్లీ కావాలంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. బడుగు వర్గాలకు ప్రభుత్వం చేసిన మంచిని మంత్రులు వివరిస్తుంటే.. తమ బతుకుల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ కరతాళధ్వనులతో కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్రలో మూడో రోజు సాగిన యాత్రలో సామాజిక సాధికారత ప్రతిధ్వనించింది. బస్సు యాత్రతో బైపాస్ రోడ్డు నుంచి అంబేడ్కర్ కూడలి, కార్మికవాడ అభిమానుల సునామీని తలపించింది. – సాక్షి, విశాఖపట్నం/తగరపువలస

- సాధికార యాత్రకు అపూర్వ స్వాగతం
- స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం
- మళ్లీ జగనే సీఎం కావాలంటూ నినాదాలు

భీమిలి నియోజకవర్గంలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర.. వైఎస్సార్ సీపీ జైత్రయాత్రగా సాగింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు భారీ ఎత్తున కదలివచ్చారు. ఉత్తరాంధ్రలో రెండు రోజుల యాత్రలో పాల్గొన్న జనసందోహం కన్నా ఎక్కువ ఉత్సాహంతో మూడో రోజు జరిగిన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా ఎండాడలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద బస్సు యాత్రను పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగ నాగార్జున, సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'నాడు-నేడు' పనులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. తర్వాత ఆనందపురం మండలం బోయిపాలెం కూడలి నుంచి రెండు వేలకు పైగా బైక్‌లు, వందకు పైగా కార్లతో భారీ ర్యాలీ ప్రారంభమైంది. వీరంతా మంత్రుల ప్రయాణించిన బస్సును అనుసరించారు. ఆయా ప్రాంతాల్లో వాహన శ్రేణిపై ప్రజలు పూలవర్షం కురిపించారు. యాత్రకు అడుగడుగునా సంఘీభావం ప్రకటించారు. సామాజిక న్యాయ నిర్మాత వర్థిల్లాలి.. జై జగన్' అన్న నినాదాలతో జాతీయ రహదారి ప్రతిధ్వనించింది. జాతీయ రహదారి మీదుగా సాగిన యాత్ర తగరపువలస చిట్టివలస బంతాట మైదానం వద్ద గల బహిరంగ సభ స్థలి వద్దకు చేరింది. వీరికి నియోజకవర్గంలోని మూడు మండలాల కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా స్వాగతం పలికారు. అక్కడ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి, బహిరంగ సభ వద్ద మహానేత వైఎస్సార్ విగ్రహాలకు నేతలు నివాళర్పించారు. సీఎం వైఎస్ జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేతలు వివరించిన ప్రతిసారీ ప్రజలు ఆయనకు జేజేలు పలికారు. వైఎస్సార్ సీపీని 175 స్థానాల్లో గెలిపిస్తాం.. వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుంటాం అంటూ ప్రజలు నినదించారు. అంతకు ముందు సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగపండు ఉష బృందంచే ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోలాటం, డీజే, తీన్మార్, తప్పెటగుళ్ల వంటి కార్యక్రమాలు కార్యకర్తల్లో ఉత్సాహం నింపాయి. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, భీమిలి పరిశీలకుడు పి.బాలరాజు, పార్టీ సీఈసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీకాంత్, రీజినల్ కో-ఆర్డినేటర్ వంకాయల మారుతీ ప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు బయ్యవరపు రాధ, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు పిల్లా సుజాత, పిల్లి సుజాత, బొడ్డు అప్పలకొండమ్మ, కంతిమహంతి అనూషా పట్నాయిక్, డబ్బీరు ప్రశాంతి, పేర్ల విజయచందర్, కార్పొరేటర్లు అక్కరమాని పద్మ, డి.ఏడుకొండలు, ముత్తంశెట్టి ప్రియాంక, లొడగల అప్పారావు, రెయ్యి వెంకటరమణ, బోని శివ రామకృష్ణ, ఉత్తరాంధ్ర ఎస్సీ విభాగం ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, మహిళా అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, యూత్ అధ్యక్షుడు ముత్తంశెట్టి నందీష్, పేడాడ రమణికుమారి, పీలా ఉమారాణి, జి.రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున, చిత్రంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, కారుమూరి, ఎంపీ ఎంవీవీ, మేయర్ హరివెంకటకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, ఎమ్మెల్సీలు కల్యాణి, వంశీకృష్ణ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు తదితరులు

జగన్ నాయకత్వంలోనే సామాజిక న్యాయం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే రాష్ట్రంలో సామాజిక న్యాయం జరుగుతోంది. జగన్ అధికారంలోకి వచ్చాకే సమసమాజ స్థాపన సాధ్యమైంది. రాజ్యాంగంలో పొందుపరచిన విధంగా రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలవుతోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తితో ఆయన తనయుడు జగన్ విప్లవాత్మక పాలన సాగిస్తున్నారు. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో చెప్పింది చేశామని చెప్పడానికే సామాజిక బస్సు యాత్ర చేపడుతున్నాం. ముఖ్యమంత్రి జగన్ తరఫున ప్రతినిధులుగా మేము ప్రజల ముందుకు వెళ్తున్నాం. జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాల కుటుంబాల్లో ఆర్థిక స్థితిగతులు ఎంతో మెరుగయ్యాయి. అందుకే రాష్ట్రంలో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలు భారీగా తరలివస్తున్నారు. మళ్లీ జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో నిందితుడు చంద్రబాబుకు పవన్‌కల్యాణ్ వత్తాసు పలకడం శోచనీయం.

– విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

సంక్షేమ పథకాల అమలు ఘనత జగన్‌దే..

రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత దేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. గతంలో చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 650 హామీలను తుంగలోకి తొక్కిన విషయం ప్రజలకు తెలుసు. రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో 11.10 శాతం ఉన్న పేదరికం జగన్ అధికారంలోకి వచ్చాక 6 శాతానికి, విద్యార్థుల్లో విటమిన్ లోపం 24 నుంచి 8 శాతానికి తగ్గింది.

– పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రజల నుంచి విశేష ఆదరణ

అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నందునే సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం పోటెత్తుతున్నారు. సీఎం జగన్‌పై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ఇదే నిదర్శనం. గతంలో లోకేష్, ప్రస్తుతం నారా భువనేశ్వరి చేపట్టిన యాత్రలకు ఆదరణ లేక వెలవెలబోతున్నాయి. చంద్రబాబు తప్పు చేయలేదని ఆ పార్టీ నేతలు చెప్పకుండా అడ్డదారుల్లో బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. కానీ అవినీతి చక్రవర్తి జైల్లోనే ఉండాలని జనం కోరుకుంటున్నారు.

– మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు

అన్ని వర్గాలకూ అండగా..

ఏపీలో అంబేడ్కర్, పూలేలు ఆశించిన స్థాయిలో పాలన సాగుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలు సీఎం జగన్‌కు అండగా నిలిచేందుకు ముందుకొస్తున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబు చేసిన మోసాన్ని తెలుసుకున్నారు. ఆయన చేసిన అవినీతి గురించి మాట్లాడుకుంటున్నారు. రాష్ట్రంలో ఇళ్లు లేని చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ, పవన్ కల్యాణ్‌లు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధిచెబుతారు.

– సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున

హామీలన్నీ అమలు చేశాం

రాజకీయాల్లో విశ్వసనీయత ముఖ్యం. అది సీఎం జగన్‌కే సాధ్యం. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్ని అమలుచేశారు. అందుకే జగన్ మళ్లీ సీఎం కావాలని జనం కోరుకుంటున్నారు. మన సంక్షేమ పథకాలను తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. విశాఖ రాజధానితో భీమిలి మరింత అభివృద్ధి చెందుతుంది. భీమిలిలో నాలుగున్నరేళ్లలో రూ.900 కోట్ల సంక్షేమ పథకాలు అమలు చేశారు.

– ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

2024లో జగనే సీఎం



తగరపువలస: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన చిట్టివలసలో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉప ముఖ్యమంత్రుల పదవులిచ్చి సామాజిక న్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజల నుంచి స్పందన చూసి ఓర్వలేక పచ్చ పత్రికలు అడ్డగోలు రాతలు రాస్తున్నాయని మండిపడ్డారు. ఎన్టీఆర్ దగ్గర నుంచి పార్టీని, సైకిల్ గుర్తును లాక్కొన్న చంద్రబాబు ఎన్ని వ్యవస్థలను మేనేజ్ చేశారో అందరికీ తెలుసన్నారు. అవినీతి చేశాడు కాబట్టే చంద్రబాబు జైలులో ఉన్నాడన్నారు. అందువల్లే ఆ పార్టీ నాయకులు కూడా చంద్రబాబు తప్పు చేయలేదని చెప్పలేక పోతున్నారన్నారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్యాగ్ భారం తగ్గించేందుకు చర్యలు

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ
- చంద్రపాలెం విద్యార్థులతో మాటామంతీ

మధురవాడ: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి, పిల్లలకు పుస్తకాల బరువు తగ్గించి, వారికి మరింత సులువుగా పాఠ్యాంశాల బోధనకు మరిన్ని చర్యలు చేపడతామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా శనివారం వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మేరుగ నాగార్జున, సీదిరి అప్పలరాజులతో కలిసి ఆయన చంద్రంపాలెం ఉన్నత పాఠశాలను సందర్శిం



గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మంత్రులు బొత్స, అప్పలరాజు, నాగార్జున, కారుమూరి, రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

చారు. నాడు–నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పిల్లల బ్యాగులు, పుస్తకాలు పరిశీలించారు. బ్యాగులు మోయడానికి ఇబ్బందిగా ఉందని పిల్లలు చెప్పడంతో.. బరువు తగ్గించడానికి ఏ రకమైన చర్యలు చేపట్టాలన్న దానిపై ఆలోచన చేస్తామన్నారు. పుస్తకాలు దాచుకునేందుకు వీలుగా లాకర్లు ఏర్పాటు అంశం పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వం అందజేసిన బాగ్యుల్లో ఎన్ని చిరిగిపోయాయని హెచ్ఎం రాజబాబును అడిగారు. పాఠశాలలో మొత్తం 3,700 బ్యాగులు ఇవ్వగా సుమారు 1,200 వరకు చిరిగిపోయాయని.. వాటిని వెంటనే రీప్లేస్ చేశామన్నారు. మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. అక్షయ పాత్ర ద్వారా సరఫరా చేస్తున్నట్టు చెప్పగా.. గుడ్డు ఎలా ఇస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. ఎండీఎం నిర్వాహక ఏజెన్సీ ద్వారా గుడ్లు అందజేస్తున్నట్లు హెచ్ఎం వెల్లడించారు. జిల్లా పరిషత్ పాఠశాలలను పరిశీలిస్తూ.. వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రకు సూచించారు.

జగన్ మామయ్యకు థ్యాంక్స్ చెప్పండి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏం చెప్పమంటారని మంత్రులు, ఇతర పెద్దలు విద్యార్థులను అడగ్గా.. 'ఇంత మంచి సదుపాయాలు కల్పించి, ఇంగ్లిష్ విద్యనందిస్తున్నందుకు కృతజ్ఞతలు చెప్పండి. డిజిటల్ బోర్డుల ద్వారా చదువు నేర్చుకుంటున్నాం. దీని ద్వారా పాత పాఠాలు రివ్యూ చేసుకోవడం,



విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి బొత్స, వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి

ప్రాపంచిక విషయాలు తెలుసుకోగలుగుతున్నాం.' అని అన్నారు. టోఫెల్ విధానాన్ని అన్ని తరగతులకు అమలు చేయాలని కోరారు. పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బుడుమూరి మీనా, పళ్లా సూరిబాబు తదితరులు పాఠశాల మైదానం అభివృద్ధి, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, విద్యా శాఖ ఆర్జేడీ జ్యోతి కుమారి, డీఈవో ఎల్.చంద్రకళ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లొస్తూ మృత్యుఒడికి...

- కూర్మన్నపాలెం జంక్షన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి



గుజ్జి వెంకటరమణారెడ్డి, వరలక్ష్మీదేవి(ఫైల్)

కూర్మన్నపాలెం/అక్కిరెడ్డిపాలెం: అనకాపల్లిలోని నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని ఇంటికి వస్తున్న దంపతులు లారీ చక్రాలకు బలైపోయారు. కూర్మన్నపాలెం జంక్షన్‌లోని నిర్మల్ స్కూల్ ఎదురుగా శనివారం ఉదయం ఈ ఘోర దుర్ఘటన జరిగింది. దువ్వాడ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలివీ.. గాజువాక పరిధి సింహగిరి కాలనీకి చెందిన గుజ్జి వెంకటరమణారెడ్డి (33), అతని భార్య వరలక్ష్మి దేవి(33)కి 2019లో పెద్దల సమక్షంలో వివాహమైంది. వెంకటరమణ ఎన్ఏడీ సమీప నేవీ ఆర్మెమెంట్ డిపో కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం ఉదయం అనకాపల్లిలోని నూకాంబిక అమ్మవారి గుడికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం గాజువాకలోని ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. కూర్మన్నపాలెం జంక్షన్ దాటి నిర్మల్ స్కూల్ వద్దకు వచ్చేసరికి ఆటోను తప్పించబోయి కుడి వైపు వెళ్తున్న ట్రాలీ వెనుక చక్రాల కింద పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న దువ్వాడ సీఐ శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్ఐ మహాలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ప్రమాదానికి కారణమైన ట్రాలీని స్టేషన్‌కు తరలించారు. మృతుడు వెంకటరమణ తండ్రి ఎర్రయ్య ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వివాహం జరిగి నాలుగేళ్లు గడుస్తున్నా సంతానం కలగకపోవడంతో దంపతులిద్దరూ తిరగని గుళ్లు లేవని, మొక్కని దేవుళ్లు లేరని బంధువులు తెలిపారు. ఈ క్రమంలో నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని వస్తుండగా ప్రమాదానికి గురై మృతి చెందడంతో బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వీరి మరణంతో సింహగిరి కాలనీలో విషాదం నెలకొంది.

GOVERNMENT OF ANDHRA PRADESH
MEDICAL AND HEALTH DEPARTMENT
OFFICE OF THE SUPERINTENDENT, GOVERNMENT VICTORIA HOSPITAL FOR WOMEN AND CHILDREN, VISAKHAPATNAM

Tender Notification Rc.No. 637/S1/2022-2023 Dt: 29-10-2023

TENDER NOTICE

Sealed tenders are invited from reputed manufacturers, Visakhapatnam local / C & F Agents, Visakhapatnam local / Distributors for supply of SURGICALS, CLINICAL LAB, BLOOD BANK ITEMS AND S.N.C.U. ITEMS to this hospital. The Tender Schedule with specifications and Terms and conditions will be issued separately for purchase of items on payment of Rs.1,000-00 for each Tender Schedule through D.D. from any Nationalized Bank in favour of the Superintendent, Government Victoria Hospital for Women and Children, Visakhapatnam and available in this office (S1 Section) from 30-10-2023 to 15-11-2023 on any working day from 11.00 AM to 4.00 PM.

Superintendent
Govt. Victoria Hospital, Visakhapatnam

కన్నతల్లి కర్కశత్వం

- సంప్‌లో తోసేసి కొడుకుని కడతేర్చిన తల్లి
- నాలుగు రోజుల కిందట దుర్ఘటన
- దుర్వాసన రావడంతో సంప్ తెరవగా తేలిన బాలుడి మృతదేహం



తల్లితో వేదాంత్(ఫైల్)

అక్కిరెడ్డిపాలెం: నవ మాసాలూ మోసిన కన్నతల్లి మాతృత్వాన్ని మరచిపోయింది... అల్లారుముద్దుగా పెంచిన ఐదేళ్ల బిడ్డను నిర్దాక్షిణ్యంగా చిదిమేసింది... కర్కశంగా సంప్‌లో తోసేసి తనకేమీ తెలియనట్లు అక్కడి నుంచి వెళ్లిపోయింది... మాతృత్వానికే మాయని మచ్చలా నిలిచిన ఈ హృదయవిదారక ఘటన గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గాజువాక సీఐ ఎల్.భాస్కరరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పంతులు గారి మేడ సమీపంలోని అమృత నగర్‌లోని రామరాజుభవన్ గ్రూప్ హౌస్‌లో దూది దొరబాబు గత ఆరు నెలలుగా వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. భార్య మణి, కుమారులు శంకర్ (8), వేదాంత్ (5)తో కలిసి వాచ్‌మన్ రూంలో నివసిస్తున్నారు. కాగా దొరబాబు, మణి మధ్య ఎప్పటికప్పుడు గొడవలు జరుగుతుండేవని బంధువులు, గ్రూప్ హౌస్ నివాసితులు చెబుతున్నారు. పలుమార్లు భర్తతో గొడవపడి ఎక్కడెక్కడికో వెళ్లి కొంతకాలం తర్వాత మణి తిరిగి వచ్చేదని అంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం కూడా భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అర్ధరాత్రి నుంచి వేకువజామున 3.30 వరకు హౌస్ కింద సెల్లార్‌లో మణి తన చిన్న కుమారుడు వేదాంత్‌తో పచార్లు చేస్తూ ఉండడం సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. షరా మామూలే అనుకుని దొరబాబు నిద్రపోయాడు. ఉదయం లేచి చూస్తే భార్య మణి, చిన్న కుమారుడు వేదాంత్ కనిపించకపోవడంతో ఆమె మళ్లీ కొడుకును తీసుకుని ఎక్కడికో వెళ్లిపోయి ఉంటుందని, తిరిగి వస్తుందిలే అని ఊరుకున్నాడు.

సంప్ నుంచి దుర్వాసన రావడంతో... : ఈ క్రమంలో శుక్రవారం నుంచి గ్రూప్ హౌస్ కింద ఉన్న సంప్ నుంచి వస్తున్న నీరు వాసన వస్తోందని నివాసితులు వాచ్‌మన్‌కు చెప్పారు. దీంతో సంప్ క్లీన్ చేయకపోవడంతో దుర్వాసన వస్తోందని భావించిన దొరబాబు... సెల్లార్ కింద ఉన్న సంప్‌పై ఐరన్ ప్లేట్‌ను శనివారం ఉదయం తెరవగా బాలుడు శవమై తేలుతూ కనిపించాడు. గమనించిన గ్రూప్ హౌస్ వాసులు వెంటనే గాజువాక పోలీసులకు సమాచారం అందజేశారు. గాజువాక సీఐ ఎల్.భాస్కరరావు, ఎస్ఐ కొల్లి సతీష్ ఘటనా స్థలికి చేరుకుని సంప్‌లో నుంచి బాలుడి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. బాలుడు తండ్రి దూది దొరబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అయితే కనిపించకుండా పోయిన బాలుడి తల్లి మణిపై అనుమానంతో సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బాలుడిని తల్లి మణి సంప్‌లో తోసేసి వెళ్లిపోయినట్లు సీసీ కెమెరాలో నమోదయింది. ప్రస్తుతం ఆమె పరారీలో ఉండడంతో ఆచూకీ కోసం వెతుకుతున్నారు. మణి మానసిక స్థితి కూడా బాగోదని గ్రూప్ హౌస్ నివాసితుల ఆరోపిస్తున్నారు.

బహిరంగ ప్రకటన
డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది, నా క్లయింట్ విశాఖపట్నం జిల్లా, వడ్లపూడి, శివాలయం దగ్గర, శ్రీవర్షిణి ప్యారడైజ్, ఫ్లాట్ నెం. 403, # 31-28-17/15 కాలు శ్రీ Lokanath Biswal @ L.N. Biswal, S/o. శ్రీ Natabar Biswal ఇచ్చిన భోగట్టా మేరకు నా క్లయింట్ తేది. 24-10-2023న తనఇంటినుండి కూర్మన్నపాలెం కు స్కూటీ వాహనంపై ప్రయాణించి వచ్చి కూర్మన్నపాలెం చేరుకునే సరికి తన వాహనానికి తగిలించిన కవర్‌బ్యాగ్ పడిపోయినది. అందులో దిగువ తెలిపిన ఒరిజినల్ సేల్ డీడ్ నెం.1836/2009 పోయినది. ఎవరికైనా దొరికినచో దిగువ అడ్రసునందు అందజేయగలరని కోరుతున్నాము.

DOCUMENT PARTICULARS

Schedule: All that site measuring an extent of 37.5 Sq.Yds or 31.35 Sq.Mts being undivided and unspecified share out of total 750 Sq.Yds together with Flat No.403 measuring 1000 Sft. in Third Floor of "Sri Varshini Paradise" situated in Plot Nos.HIG-14 West Part & HIG-15 covered by S.No.24/4 of Vadlapudi Village, Gajuwaka Mandal with in the limits of G.V.M.C and Pedagantyada Registra-tion Sub District and total property bounded by: **East:** Plot No. HIG-14 Part belongs to M/s. Sri Varshini Promoters & Builders, **South:** 30 feet wide Road, **West:** Plot No. HIG-16, **North:** Plot Nos. HIG-8 & HIG-9.
Boundaries of Flat No.403 in 3rd Floor: East: Flat No.404, **South:** Staircase, Common Corridor & Flat No.401, **West:** Open Space, **North:** Open Space.

KADIRI RAMU, Advocate
#5-2-112, Pedajalari Peta, L & B Colony Post, Visakhapatnam. Cell: 9848535887

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

HOME TUITIONS

- S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5006]

Goods

SHOP FOR SALE

- Commercial Shop - 320 Sft, Door No. 28-10-3/13, 2nd Floor, Nagamalli Paradise Beside Lutheran Church, Jagadamba Jn. Ph : 99596 44890 [V- 797348]

Real Estate

- గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

BUILDING & CONSTRUCTIONS

- మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. మంచి స్లీక్ బోర్‌వెల్ మంచి సీలింగ్, వుట్టి అన్నింటితో కలిపి డోర్ లాక్ చేసి ఇవ్వబడును. మెటీరియల్ కాంట్రాక్ట్, డవలప్‌మెంట్స్ కూడా చేయబడును. ఫోన్ : 97055 85003 [V- 5945]

COMMERCIAL SITE FOR SALE

- లంకెలపాలెం జం॥ గాజువాక హైవే ఫేసింగ్‌లో 22 సెంట్లు 1064 గజాలు / 12 సెంట్లు 580 గజాలు హోటల్స్, షాపింగ్ కాంప్లెక్స్, హాస్పిటల్స్‌కు అనువైన కమర్షియల్ సైట్ అమ్మబడును. ఫోన్ : 70139 35467 [V-11254]

FLAT FOR SALE

- 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2215]
- 3BHK 1795 St. Flat for sale W/F 8th floor, 806 with interior, 2 Car Parks in Lansum Greens Madhavadhara. Cont : 75697 97817, 98664 44676 [V- 11144]
- భీమిలి సముద్రతీరానికి 600 mtrs దూరంలో 150 అడుగుల ఎత్తులో Dy Prime Properties వారి RERA Approved 230 Flats Gated Community Apartments (Sea View From 1st Floor) Bookings జరుగుచున్నవి. Respected Parties Please Contact : D.శ్రీనివాస్. Cont : 93921 86499, 93921 86539 [V-2208]
- New 3 BHK Flats 1500 Sft East / West Facing for Sale in Madhavadhara VUDA Colony Behind VUDA East Park. Cont : 95027 82788 [V-2209]

FLATS FOR SALE @ MADHURAWADA Opp. WESTSIDE 300 Mtrs from NH-5, Jathara Jn. 3BHK, 1500 Sft, E/W Facing. Max. loan facility. SUMO HEIGHTS, VIZAG 6281747059, 9866862798

FLATS FOR SALE Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE 8184815118 8520957200

FLATS FOR SALE new 1350 sft WEST facing only @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn. MADHAVADHARA 9849999393, 9550255999

- P.M.Palem last bus stop 1030 Sft. 2 BHK. 33 Lakh Finally. Car Park. Lift. E/F. 4 Yrs. Old. Not used. Ph : 93951 11133 [V- 666]
- 900 Sft. 2 BHK. East, West Facing, Lift, Car parking Masjid Road, Kailasapuram, Visakha patnam. Ph : 91215 38353 [V- 5950]
- Gajuwaka Steel City ప్రక్కన న్యూ గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్ నందు 2&3 BHK Flats Sale. ఆఫర్ ప్రైజ్ Sft 2,999/-, 90% Bank Loan. ఫోన్: 97039 00583 [V-11237]
- 2 BHK Flats @ CBM Compound and Official Colony 3rd Street For Sale for More Detail's. Cont : 98483 75219 / 99859 77407 [V-3280]
- పెందుర్తి ప్రశాంతినగర్‌లో 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఈచ్ ఫ్లోర్ 1650 Sft. NW కార్నర్, 3B/R, పుట్టి, ఫాల్‌సీలింగ్, లిఫ్ట్, కార్ పార్కింగ్, సూపర్‌క్వాలిటీ. ఫోన్ : 98857 57485, 99593 55882 [V- 2762]
- వేపగుంట, కృష్ణరాయపురం, 955sft, 2BHK రెడీ టు ఆక్యుపై గృహప్రవేశం, రోడ్ ఫేసింగ్, వాస్తు, లిఫ్ట్, కార్ పార్కింగ్ 9396558800, 9246628802 [G-7781]
- లంకెలపాలెం, RK లేఅవుట్, 2BR, 925sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు. కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్ 9396558800, 9246628802 [G-7780]
- "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apart ments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]
- 3BHK, 1475 Sft రీసేల్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఎండాడ డెవలప్‌మెంట్ ఏరియా విశాఖపట్నం కావలసిన వారు సంప్రదించండి. 8977631919. [C-1263366]
- 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 9440129192, 9908718999. [C-1263362]

FOR RENT

- FOR RENT: 3BHK Apartment 2400 Sft. B-Block, Sun-N-Moon Heights, Next to Care Hospital, Ramnagar, Vizag. WhatsApp 8790497943 [HA-33088]

HOUSE FOR SALE గాజువాక, శ్రీనగర్ ఎంప్లాయిస్ కోలనీలో 327 Sq Yardsలో గల 70 Sq Yards ఇంటితో పాటు అమ్మకం. Direct Parties Only. 47K / Sq Yard. 7780501131, 96401 53386

స్థలము అమ్మకము మధురవాడ, అన్నంరాజు నగర్, సూర్య కృష్ణ రెసిడెన్సీ ఎదురుగా ఎల్.పి.నెం.1/1992లో ప్లాటు నెం. లు 116 & 110లో గల 622 చ॥గ॥ల స్థలం కనీసపు ధర రూ. 2,23,92,000/- మరియు ప్లాటు నెం.లు 111 & 115లో గల 622 చ॥గ॥ల స్థలం కనీసపు ధర రూ. 2,23,92,000/- 98496 36969 94948 52939 81069 33889

స్థలము అమ్మకము భీమునిపట్నం, నిడిగట్టు, నేరెళ్లవలస, వి.రిసార్ట్ దగ్గర, సర్వే నెం. 31/1 & 32/1-9లోని అప్రూవ్ లే అవుట్‌లో ప్లాటు నెం.లు 73 & 82లో గల 888 చ॥గ॥ల స్థలం కనీసపు ధర రూ. 1,27,87,000/-గా నిర్ణయించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఇ-వేలం ద్వారా అమ్మబడును. 98496 36969 94948 52939 81069 33889

HOUSE FOR SALE

- Independent House, 770 Sft, 2 Bedded, 14yrs old, 154 Sq.yds, Kasimkota Mandalam. Anakapalli Dist, 1km from Highway. 35 Lakhs. Ph : 93932 66016 [V-2167]
- పరవాడ (మం)లో PORTECOGTD కమ్యూనిటీలో డూప్లెక్స్ ఇల్లు W/F, 1800 Sft కార్ పార్కింగ్‌తో అమ్మకంనకు కలదు. వివరాలకై సంప్ర : 87909 65744 [V- 3300]
- Independent House at Desapatruni palem, Steelplant Simplex 50 Lakhs, Duplex 75 Lakhs Triplex 90 Lakhs Miracle Builders. Ph : 91336 62229 [V- 797441]
- Group House for Sale Individual 2nd Floor E/F 1200 Sft. Rythubazar Backside, Gopalapatnam. Ph : 91829 38301, 79786 90116 [V- 797428]
- గోపాలపట్నంలో 3 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకం. మెయిన్ రోడ్డుకు 2nd బిట్టు, రెంటల్ ఇన్ కమ్ మంత్లీ 60000/- 2BHK ఫ్లాట్స్-3, డూప్లెక్స్ ఫ్లాట్, షాప్ సంప్రదించాల్సిన నెంబర్ : 88941 99419 [V-11246]
- హౌస్ ఫర్ సేల్: సుజాతనగర్, పెందుర్తి (విశాఖపట్నం సిటి)లో పడమర, దక్షిణం రోడ్ ఫేసింగ్‌తో ప్రైమ్‌లోకేషన్, 4 రోడ్ జంక్షన్‌లో కమర్షియల్ బిట్ 330చ॥గజములు గల ఇల్లు అమ్మబడును. సం॥ ✆ 9110542711(w.e), 91778 14567. [O-191647]

LAND FOR SALE

- విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1866]

PLOT FOR SALE

- దసరా కానుక : ఆనందపురంలో VMRDA & RERA అప్రూవ్డ్, బ్యాంక్‌లోన్‌తో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు Plots కలవు. ప్లాటు కొనుగోలుపై 5 గ్రా॥ గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్ : 79896 04178 [V- 2873]
- Per Syd. Rs. 5,200/- VMRDA Approved, 226, 240, 280, E/F 40 Ft. B.T.Rd's Drains, Power, 2) Per Syd. Rs. 3,900/- Red Sandal, E/F- 217, W/F - 200 Syd's, 33 Ft. B.T.Rd's Chanduluru, L.Kota. Ph : 98666 15404 [V- 3401]
- పినగాడికి దగ్గర్లో విలేజ్ ఆనుకొని వెంటనే ఇల్లు కట్టుకునే ఇంటి స్థలం చ॥గ॥ 6500/- లకే & సులభ వాయిదా పద్ధతిలో ఇంటి స్థలం చ॥గ॥ 4500/-లకే. ఫోన్ : 73964 46819 [V- 2585]

KALIDINDI GOLDEN COUNTY బంగారంలాంటి అవకాశం!! కలిదిండి గోల్డెన్ కౌంటీ అనకాపల్లి దగ్గరలో • 150, 200 చ॥గ॥ల ప్లాట్లు, చ॥గ॥ 4999/- • 80% డెవలప్‌మెంట్స్ పూర్తిచేయబడ్డాయి. EMI సదుపాయం కలదు. మరిన్ని వివరాలకు: కలిదిండి గ్రూప్ 88860 88852 88860 88853

- రాజుల తాళ్లవలస తిరుమల కాలేజీ దగ్గరలో వుడా అప్రూవ్డ్ 267 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్‌లో ఉన్న స్థలం అమ్మకంనకు కలదు. No Brokers.ఫోన్ : 70328 71499 [V- 11250]
- Plot for Sale Near Bhogapuram, Akkivaram Junction Plot Number E-182 166 Sq.yards Kohinoor Gateway Executive VUDA Approved Layout Developed by Building Blocks Company Bantupally Village. Ph : 77020 01857, 77299 33106 [V-2193]
- శుభగృహ VMRDA అప్రూవ్డ్ ప్లాట్స్ కొంత్యాం, తగరపువలస, భోగాపురం, కొత్తవలస నందు కలవు. గజం: 5000/- నుండి 18,000/- వరకు. 80% బ్యాంక్ లోన్ సదుపాయం. ఫోన్ 95534 27362 [V-11751]
- విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ. 5800/- లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1867]
- Commercial 77 Sqyd. Rly. Station Rd, 80 Sqyd. Dondaparthi Main Rd, 435 Sqyd, Madhurawada Main Rd, 225 Sqyd, Residential, Madhurawada Area for sale. Ph : 91543 50444 [V- 5943]
- దువ్వాడ రైల్వే స్టేషన్ దగ్గర, చంద్ర సాయి నగర్‌లో (డైరీ లేఅవుట్), S/F 260చ.గ.ల VUDA ప్లాట్ అమ్మకం ఇళ్లకు దగ్గర. ఫోన్ : 6302520805 [HA-788457]

SHOP FOR SALE

- జగదాంబ జంక్షన్ నుండి సెంట్ ఆంథోని చర్చికి వెళ్ళే రోడ్డులో గ్రౌండ్ & సెల్లార్ నందు మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న "VAJ KOKILA MATCHINGS" (చీరాల వారి క్లాత్ షాప్) అమ్మకంనకు కలదు. సంప్ర : 98660 39416, 81427 37848 [V-797338]

SITE FOR SALE

- కొత్తవలస రాజా థియేటర్ లెజెండ్ గ్లోరీ ఫేజ్ -2 ఈస్ట్ 40' రోడ్ 167 చ॥గ॥ స్థలం. అర్జంట్‌గా అమ్మకంనకు కలదు. గజం : 13 వేలు. ఫోన్ : 98483 93328 [V- 776787]

TO - LET

- 3 BHK 1800 Sft Flat for Rent Near Iskon Temple Sagarnagar Vizag. Contact : 93931 01066 [V-6613]
- 2 BHK with Furniture for 2 Person / Small Family for Rent @ 12k, East Facing, 2nd Floor @ Marripalem, 104 Area. Cont : 99665 11177 [V- 2575]

TO-LET COMMERCIAL

- 4500 Sft Commercial Space in 1st Floor. East Facing Adusha Towers Shankar Mattam Main Road Show rooms / Offices. Cont : 98491 66075 [V-11217]
- 1800 Sft Commercial in B.K. Towers Akkayyapalem Main Road Provided Fully Furnished A/C's in 3rd Floor for Offices / Banks. Cont : 98491 66075 [V-11220]
- 200 Sft Commercial for Startup Offices in B.K. Towers Akkayyapalem Main Road Fully Furnished per Month 7,000/-. Cont : 98491 66075 [V-11221]

Services

BUSINESS OFFER

- Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+ Incentives. సంప్ర: 8267820117. [T-1200098]
- మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీలో కిచెన్ ప్రారంభించి స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై మీ సిటీపేరు వాట్సాప్ చెయ్యండి. Ph: 6309527444 [H-193261]
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710 [HA-41758]
- వెల్లుల్లి పొట్టు తీసే మిషనరీస్ అమ్మబడును (Peeled Garlic Missionaries for Sale) సంప్ర : రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. ఫోన్ : 9396325247 [HA-14104]

FOOD

- A.C. Room & Restaurant for Rent at Visalakashinagar. Furniture & Kitchen Equipment with a seating 60 No's. Four Snooker boards for sale. Cont : 90300 90200, 98854 97800 [V-11247]

మెగా హోమ్‌లోన్ / మార్టిగేజ్ లోన్స్ మేళా! 0% PROCESSING FEE లోన్స్ ఇవ్వబడును 92810 43802 BHARAT BANK

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

SEWING MACHINE

- సింగర్, మెరిట్, ఉషా జానోమ్, షీలా మొదలైన అన్ని రకముల కుట్టుమిషన్లు మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. ఫ్యాషన్ మేకర్ డెమో చెప్పబడును. శ్రీ సంపత్ వినాయక. ఫోన్ : 97019 48532 [V- 11166]

SEPTIC TANK CLEAN

- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2231]
- నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2228]

Wanted

- Urgently Required 1) PRO - 4 Posts (Females only), 2) HR Manager - 4 Posts (Females only), Good Experience in Educaitonal Overseas (National & International). Qlf : Any Degree / PG, Good Communication Skills and Publicrelation & Amicability, Country and Abroad level, Multilingual (Telugu, English, Hindi) Date & Place : 30th on Monday, 9 AM to 6 PM at Siripuram Circle, Vizag. Ph : 73827 33862, 73821 83377. email : onerealityconsulting@gmail.com [V- 778147]
- Wanted B.Ed Teachers for All Subjects from (M-X, Salary : 15k -20k P/F). (LKG - V, Eng, Maths, Evs, Salary : 12k). Little Garden School, Town Kotharaod. VSP-1 Ph : 98486 97336, 81849 71338 [V-5949]
- Wanted Female Bank Staff For Operations Manager / Receptionist / Computer Opetator / Digital Marketing Manager / Recrutment Manager. Age : 19 to 25 yrs. Qlf : Graduation / B.Arch or post Graduation in any stream. Salary : 15k to 25k. Freshers can also Apply. Free Training Accommodation will be provide. Mail id : vizag-bankretailasset centre@gmail.com. Ph : 93914 51032 [V- 797345]
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221788]
- లేడీస్ హాస్టల్ లో వార్డెన్‌గా మరియు ఇంటిపని, హౌస్ కీపింగ్ & నైట్ వాచ్‌మెన్‌గా పనిచేయుటకు ఆడవారు కావలెను. ఉచిత వసతి+భోజనం, సీతమ్మధార, వైజాగ్. ఫోన్ : 78426 72506 [V- 36457]
- వాక్ ఇన్ ఇంటర్వ్యూ : రియల్‌ఎస్టేట్ కంపెనీలో టెలీమార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం 10,000/- to 15,000/- సంప్రదించండి : 76759 76859 [V- 797440]
- Wanted Teachers : Higher Classes : Maths, Physical Science, Springdales School, New Gajuwaka. Ph : 98481 99867 [V- 797439]
- Wanted Telecaller's Salary - 9k & Office Assistant 10k For IFB Franchaise. System Knowledge Must, Location MVP. Ph : 97019 98628, 89787 81529 [V-797430]
- పెట్టుబడి, చదువు, వయసు అనుభవంతో నిమిత్తం లేకుండా స్త్రీ/పు పార్ట్ / ఫుల్ వర్క్ చేస్తూ ప్రతినెల 30 వేలుతో పాటు నెల్లో మీరు కోరిన బైక్ ఇన్సెంటీవ్స్ లక్షకు పైగా. సంప్ర : 94925 24807 [V- 797372]
- విశాఖలో ప్రముఖ ఆఫీస్‌లో పనిచేయుటకు టెలికాలర్స్ (F) & కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. అర్హత : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం. సంప్ర : శ్రీలత – 99491 29054 [V-1882]
- విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ / బెల్‌బాయ్స్ / వెయిటర్స్ & హౌస్ కీపింగ్ (F) కావలెను. సంప్ర : 92462 34599 [V- 2771]
- Wanted Teachers VIGNAN EM HIGH SCHOOL Sabbavaram, Anakapalli Telugu, Hindi, Social (6th to 10th) All subjects (1st to 5th) Salary :7000 to 15000 ph: 7013382455, 9154962988 [C-1263360]
- ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-7899]
- నీళ్లకుండీలు పద్మనాభం దగ్గరలో రొయ్యల కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్, హెడ్ గార్డ్స్ కావలెను. జీతం : 13 వేలు వరకు. ✆ : 97057 67888, 73967 46222 [R-174]
- రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214 [B-1068135]
- విజయవాడలో A/C & Coolers రెంటల్ (tower-ac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]
- ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్సను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 20K, ఫోన్: 8977639662, 8977639663 [HA-765]

CHANGE OF NAME

I, DADI SURAPPARAO (Old Name) S/o DADI LAKSHMANARAO, Residing at D.No.2-4, Iruvada, Sabbavaram (Mandal), Visakhapatnam - 531 035, (AP). Changing my Name from DADI SURAPPARAO (Old Name) to DADI SURESH KUMAR (New Name), henceforth I am being Called as DADI SURESH KUMAR (New Name) for all purposes.

FOR BOTH NAMES ARE ONE AND THE SAME

I, CHETLA SWARNA LATHA W/o. THATHAIAH REEDY, Residing at D.No.8-57-97, Gollaveedhi, Tagarapuvalasa Village, Bheemunipatnam, Visakhapatnam-531163, (AP). Have changed my name from BAKI SANNEMMA (Old Name) to CHETLA SWARNA LATHA (New Name), shall henceforth I am being Called as CHETLA SWARNA LATHA (New Name) for all purposes.

LOST OF ORIGINAL SALE DEED

CHIKKALA DEVUDAMMA D.No.1-110/4 Ganesh Nagar, Chinamushidiwada, Pendurthi, Visakhapatnam. I have lost my Original Sale Deed bearing No. 17/1987 Registered at SRO Kothavalasa, Vizianagaram Dist. Land located in S.Y.No.172. Of Sompuram Village, Vepada Mandalam, Vizianagaram Dist., While travelling from Gajuwaka to Pendurthi by bike on 23/10/2023 if anybody found please Contact : 89196 54636, 99497 91451

- ప్రముఖ ISO సర్టిఫైడ్ హౌస్‌కీపింగ్ సంస్థలో పని చేయుటకు అనుభవంగల ఫీల్డ్ ఆఫీసర్స్, సూపర్ వైజర్స్, ప్యాకర్స్, హెల్పర్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. Sly. 13K-25K. Ph: 7671954016, 9989806121. [HA-12507]
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వంట మనుషులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12454]
- ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. ఫోన్ : 7396856819, 7386886819 [HA-1343]
- MS కంపెనీ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్, మేల్/ఫీమేల్ వెంటనే కావలెను. అర్హత: 10th, జీతం: 16,000 నుండి 18,000 వరకు. ఫోన్ : 7416297427, 7032253968 [HA-783]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.